# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

సోమవారం | 10 | జూన్ | 2024 పేజీలు: 6


## నేటి నుండి ప్రజావాణి ప్రారంభం

### యాదాద్రి జిల్లా కలెక్టర్



భువనగిరి, జూన్, 9 (ప్రజాజ్యోతి): ప్రజావాణి కార్యక్రమం యధా విధిగా ప్రతి సోమవారం నిర్వహించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని, రేపు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ యొక్క విజ్ఞప్తులు,ఫిర్యా దులను అందించ వచ్చునని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు

## పనులలో రాజీపడొద్దు

రింగ్ రోడ్డు పనులకు త్వరలో పరిష్కరిస్తాం

ఎక్కడ కూడా లోఓల్టేజి సమస్య ఉండొద్దు

త్వరలో రేషన్ కార్డుల జారీ..రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ

రోడ్లు, భవనాలు, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులతో పనులపై సమీక్ష నిర్వహణ

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



హుజూర్ నగర్, జూన్ 9 (ప్రజా జ్యోతి): కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాల్లో చేపట్టబోయే పనుల్లో ఎక్కడకూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం హుజూర్ నగర్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డి తో కలిసి రోడ్లు, భవనాలు, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ అధికారులతో రెండు నియోజక వర్గాల్లో చేపట్టే పనులు, జరుగుతున్న పనులు అలాగే కొత్త పనుల ప్రతిపాదనపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 85 పనులకు రెండు నియోజకవర్గాలలో కొత్త పనులు, రెన్యూవల్ పనులకు రూ. 124.65 కోట్లు నిధులు చేయడం జరిగిందని అన్నారు. నియోజక వర్గాల్లో త్వరలో చేపట్టే పి.ఆర్. పనుల్లో ఎక్కడకూడా రాజీ నాణ్యత ప్రమాణాలతో ఉండాలని నిర్దేశించిన సమయానికి పనులు అందించాలని సూచించారు. అదేవిదంగా ఆర్ అండ్ బి శాఖ ద్వారా హుజూర్ నగర్ నియోజక వర్గంలో 35 రహదారుల నిర్మాణం కొరకు రూ. 267 కోట్లు అలాగే కోదాడ నియోజక వర్గంలో 7 పనులకు రూ. 156 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. విద్యుత్ శాఖ ద్వారా రెండు నియోజక వర్గాల్లో రెండు పవర్ ట్రాన్సఫరాల ఏర్పాటుకు రూ.15 కోట్లు అలాగే రెండు సబ్ స్టేషనల్ ఏర్పాటుకు 5 కోట్లు మంజూరు చేశామని అన్నారు. అదేవిదంగా ఆదనవు ట్రాన్సఫరాల ఏర్పాటుకు రూ. 1.8 కోట్లు అలాగే విద్యుత్ కెపాసిటీ పెంచుటకు రూ. 1.7 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో ఎక్కడ కూడా లోఓల్టేజి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని సూచించారు. అలాగే 133 కె.వి ఇంటర్ లింకింగ్ లైన్ కొరకు రూ. 1.92 కోట్లు మంజూరు

..మిగతా 2లో

## నల్గొండ జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతం

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



నల్లగొండ జూన్ 09(ప్రజాజ్యోతి): ఆదివారం నల్గొండ జిల్లాలో నిర్వహించిన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో లేదని, అన్ని పరీక్ష కేంద్రాలలో పరీక్షలు సవ్యంగా జరిగాయని ఆమె తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష మధ్యాహ్నం 1:00 గంటకు ముగిసిందని చెప్పారు. జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా, పరీక్షలు రాసేందుకు జిల్లా నుండి 16,899 మంది అభ్య ర్థులు దరఖాస్తు చేసుకోగా, పరీక్షకు 13616 మంది హాజరయ్యారని, 3283 మంది గైర్హాజరయ్యారని, పరీక్షకు హాజరైన వారి శాతం 80.57 గా ఉన్నట్లు ఆమె వెల్లడించారు. పరీక్షల సక్రమ నిర్వహణకు గాను తనతో పాటు జిల్లా ఎస్పీ చందనా దీప్తి బందోబస్తును పర్యవేక్షించారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అలాగే జిల్లాలోని సీనియర్ అధికారులు సైతం పరీక్షలను పర్యవేక్షించినట్లు తెలిపారు. గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించినందుకు గాను ఆమె అధికారులను, సిబ్బందిని అభినందించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రారంభమైన వెంటనే ఉదయం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు హాజరైన

..మిగతా 2లో



2

## పందిర్లపల్లి చెరువులో ఆగని మట్టి దందా..

### చోద్యం చూస్తున్న అధికారులు

## వేసవి సెలవుల్లో క్రీడా శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

### - ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ, జూన్ 09,( ప్రజా జ్యోతి ): వేసవి సెలవులను వృధా చేయకుండా క్రీడా శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయటం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గత నెల రోజులుగా సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చిన్నారులకు నిర్వహిస్తున్న హ్యాండ్ బాల్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వేసవి సెలవులు దుర్వినియోగం కాకుండా విద్యార్థులను క్రీడల్లో

..మిగతా 2లో





## నల్గొండ జిల్లాలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతం

మొదటి పేజీ తరువాయి...

అభ్యర్థులు, గైర్హాజరైన వారి వివరాలు, ఇతర వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాన్ని సైతం తనిఖీ చేశారు. ఆ పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ తో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా దేవరకొండ రోడ్ లో ఉన్న సందీప్ పాఠశాల లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని, అలాగే సెయింట్ అల్ఫాన్సస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర తనిఖీ చేసి గ్రూప్ -1 పరీక్షలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ కేంద్రంలోని నల్గొండ ఆర్డీఓ రవి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## వేసవి సెలవుల్లో క్రీడా శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

మొదటి పేజీ తరువాయి...

తీర్చిదిద్దాలని ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, శారీరక మానసిక బలాలతో పాటు, ఆత్మస్థైర్యం పెంపొందుతుందని అన్నారు.శిక్షణకు వచ్చే విద్యార్థులకు దాతలు కొందరు పండ్లను పలు రకాల బలవర్ధకమైన ఆహార పదార్థాలను అందజేయడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా హ్యాండ్ బాల్ శిక్షణ పూర్తి చేసుకున్న 50 మంది విద్యార్థులకు బొడ్డు నరేష్ యాదవ్ టీ షర్ట్ లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు మిర్యాలగూడ కు మంచి పేరు తీసుకురావాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ రవి నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, బి. వెంకట రత్నం,క్రీడాకారులు అశోక్,వెంకన్న,నాగరాజు,మనోహర్,లక్ష్మణ్,చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పనులలో రాజీపడొద్దు

మొదటి పేజీ తరువాయి...

చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతులకు, గృహాలకు నాణ్యమైన విద్యుత్ నిరంతరం అందించాలని , ప్రజలకు. అందుబాటులో ఉండాలని సూచించారు. మెల్లచేరువు రామాపురం,కోదాడ లో షాదీఖాన స్థల పరిశీలన చేయనున్నట్లు అలాగే స్థానికంగా రింగ్ రోడ్డు పనుల కేసు పతిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని , టౌన్ హాల్ ను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామని మంత్రి పేర్కొన్నారు. కోదాడ నియోజక వర్గంలో గల మునగాల కొక్కిరేని బిడ్జిని త్వరలో శాసన సభ్యూరాలుతో కలిసి పతిశీలిస్తామని మంత్రి పేర్కొన్నారు. నియోజక వర్గాల్లో చేపట్టిన రెండు పథకాల గదుల ఇండ్ల వివరాలు అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా కోదాడ, హుజూర్ నగర్ లో వసతి గృహాలకు నిధులు మంజూరు చేయడం త్వరలో



పనులు చేపట్టనున్నట్లు అలాగే సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ అందించ నున్నట్లు మంత్రి తెలిపారు. తదుపరి రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన హౌసింగ్ పనుల పురోగతిని పరిశీలన చేసి అధికారులకు దిశానిర్దేశం చేశారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అలాగే రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ



చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.సి రాజేశ్వర రెడ్డి, ఈ ఈ భాస్కర్ రావు, డి.ఈ రమేష్, విద్యుత్ శాఖ ఎస్.ఈ పాల్ రాజ్, డి. ఈ వెంకట కృష్ణ, పి.ఆర్. ఎస్.సి రామకృష్ణ, ఈ.ఈ వెంకటయ్య ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పందిర్లపల్లి చెరువులో ఆగని మట్టి దందా..

### చోద్యం చూస్తున్న అధికారులు

మిర్యాలగూడ, జూన్ 09,( ప్రజా జ్యోతి ): అధికారులు అక్రమార్కులు ఒకటయ్యారా..? అన్నట్లుగా ఉంది మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి పందిర్లపల్లి చెరువులో జరుగుతున్న ఆక్రమణలు... మట్టి తోలకాల పరిస్థితి.... అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అనేకమంది ఫిర్యాదు చేశారు... స్పందించిన అధికారులు ఓ జెసిబి ని అదుపులోకి తీసుకున్నారు, ఇరువురి పై కేసులు నమోదు చేశారు....కట్ చేస్తే ఇరవై రోజుల తర్వాత యధావిధిగా అదే పందిర్లపల్లి చెరువులో యధావిధిగా భారీ వాహనాలతో ఏధేచ్ఛగా మట్టిని తరలించకపోతున్నారు. అవి ప్రభుత్వ అనుమతులతో జరుగుతున్నాయా.... అక్రమంగా జరుగుతున్నాయని విషయం చెప్పేందుకు కూడా అందుబాటులోకి రాకపోవడం మరింత అనుమానాలకు తావిస్తుంది.



మిర్యాలగూడ మండలం లోని పందిర్లపల్లి చెరువులో దశాబ్దాల కాలం నుండి యదేచ్ఛగా చెరువు భూములను ఆక్రమించుకోవడంతో, చెరువు రూపు కోల్పోయి, ఏటికి ఏడు కుంచించుకు పోతుందని మత్స్యకార సహకార సంఘం సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారి ఫిర్యాదు మేరకు గత నెల 22వ తారీఖున ఆర్డీవో శ్రీనివాసరావు రెవిన్యూ, నీటిపారుదలశాఖ,పోలీస్,భూమి కొలతల అధికారుల తో చెరువును సందర్శించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం చెరువు యొక్క హద్దులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే సందర్భంలో ఎలాం టి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న ఓ జెసిబి వాహనాన్ని స్వాధీనం చేసుకొని ఇరువురి పై కేసు కూడా నమోదు చేసినట్లు తెలిపారు.కానీ 20 రోజులు తిరగకుండానే తిరిగి పందిర్లపల్లి చెరువులో భారీ పొక్లైన్లను ఏర్పాటుచేసి టిప్పర్లతో ఎదేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. మట్టిని ఇటుక బట్టీలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలిస్తూ లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారని ఆరోపణల వ్యక్తం అవుతున్నాయి. పట్టపగలు మట్టి తోలకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్న అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లు, అక్రమార్కుల మాముళ్ళ మత్తులో అధికారులు వారికి సహకరిస్తున్నారు అంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి . మట్టి తోలకాలకు ప్రభుత్వం అనుమతులు ఉన్నాయనే విషయం చెప్పేందుకు కూడా అధికారులు సుఖంగా లేకపోవడం గమనార్హం. నిబంధనల ప్రకారం మట్టి తరలింపులు జరపాలన్న కేవలం రైతుల తమ పొలాలకు ఉపాధి కూలీలను ఏర్పాటు చేసుకొని ట్రాక్టర్లలో తరలించాల్సి ఉంది. కానీ అవేవీ ఇక్కడ కనిపించకపోగా, భారీ యంత్రాలను వినియోగించి, ఇష్టా రీతిలో పెద్ద టిప్పర్ల ద్వారా ఇష్టారాజ్యంగా తరలించకపోతున్నారు. భూమట్టానికి 11 అడుగుల మించి తవ్వరాదని నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని, దీనివలన భవిష్యత్తులో చేపల వేటకు వెళ్లే తమకు ప్రాణాపాయం ఉంటుందని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అక్రమ మట్టి తోలకాలపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై ఐబి ఏఈ విజయలక్ష్మి ని వివరణ కోరగా డి ఈ జనార్దన్ ను అడగమంటూ పేర్కొనడం విడ్డూరం కాగా డి ఈ ఫోను స్విచ్ ఆఫ్ రావటం కొసం మెరుపు.

## మోడీ ప్రమాణ స్వీకారం బిజెపి సంబరాలు

### బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్

నల్లగొండ టౌన్ జూన్ 9, (ప్రజాజ్యోతి): నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నల్లగొండ గడియారం సెంటర్లో భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఢిల్లీ రాష్ట్రపతి భవనంలో మూడోసారి భారత ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేపట్టిన సందర్భంగా మేము మా కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ తీస్తూ సంబరాలు జరుపుకున్నాం మూడోసారి చారిత్రాత్మక విజయాన్ని సాధించి దేశాభివృద్ధికి ఏకైక లక్ష్యంగా ప్రజల అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతూ బాధ్యతలు చేపట్టబోతున్న నరేంద్ర మోడీ కి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెరిక ముని కుమార్ పోతపాక సాంబయ్య బోగారి అనిల్ వెంకన్న పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.





## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

కోదాడ టౌన్ జూన్ 9( ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన చేతుల చిన్నకొండ, భార్య బుచ్చమ్మ దంపతులు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. చిన్న కొండ(49) గత 20 సంవత్సరాల నుండి వెన్నుముక (నాడీ వ్యవస్థ) దెబ్బ తినడం వలన ఏ పని చేయలేని పరిస్థితిలో ఉన్నాడు. భార్య బుచ్చమ్మకు పెద్దప్రేగు ఇన్ఫెక్షన్ రావడంతో ఆపరేషన్ చేశారు. దీంతో ఆమె కూడా ఏ పని చేయలేని పరిస్థితి లో ఉంది. ఇద్దరు మంచానికి పరిమితం కావడంతో ఆర్థిక సమస్యలు తలెత్తాయి. రోగానికి సంబంధించిన మందులు కూడా తెచ్చుకోలేని పరిస్థితి దాపురించింది. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. కనీసం పెన్షన్ అన్న వచ్చేలా ఆ కుటుంబానికి చూడాలి అని ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వేడుకుంటున్నారు.



# హైవేపై గొయ్యి తవ్వారు.. నిర్మాణం మరిచారు..!

## కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం... ప్రయాణికులకు ప్రాణ సంకటం



మిర్యాలగూడ, జూన్ 09,( ప్రజా జ్యోతి ): అది నిత్యం వేలాదిమంది ప్రయాణించే జాతీయ రహదారి....ప్రతినిత్యం వేల సంఖ్యలో భారీ వాహనాలు...ఆటోలు,ద్విచక్ర వాహనాలు ప్రయాణిస్తూ రద్దీగా ఉండే రోడ్డు... మిర్యాలగూడ పట్టణంలో అంతర్భాగంగా ఉన్న ఆ రోడ్డుపై... కల్వర్టు నిర్మించేందుకు కాంట్రాక్టర్ రోడ్డు తవ్వేశారు... నెలలు గడుస్తున్న నిర్మాణం చేపట్టకపోవడంతో... ఇప్పుడా రోడ్డు.. ప్రయాణికులకు ప్రాణ సంకటంగా, ప్రమాదాలకు నెలవుగా మారింది.. కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్య వైఖరి పై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ దుస్థితి మిర్యాలగూడ పట్టణంలోని జాతీయ రహదారి 167 ( కోదాడ-జడ్చర్ల )పై నెలకొంది. మిర్యాలగూడ పట్టణంలోని



ఫ్లైఓవర్ బ్రిడ్జికి కూత వేటు దూరంలో సాగర్ రోడ్డులో ఉన్న ట్రాక్టర్ షోరూమ్ ఎదురుగా కల్వర్టు నిర్మాణం కోసం కొన్ని నెలల క్రితం కాంట్రాక్టర్ రోడ్డును తవ్వేశారు. కానీ ఇంతవరకు నిర్మాణం మొదలు పెట్టకపోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఎదురుగా వస్తున్న భారీ వాహనాల లైట్ వెలుతురులో సరిగ్గా కనపడక గోతుల్లో పడిపోతున్నారు. ఇప్పటికే అనేకమంది గాయాల పాలైనట్లు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతం వరకు ట్రాఫిక్ ను ఒకవైపే మళ్ళించడంతో ఆ విధంగా కూడా అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.ఇటీవల ఆర్టీసీ బస్సు, కారు ఢీకొన్న సంఘటన జరిగిందని, ఆ రోడ్డుపై వెళ్లాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వర్షాకాలం ప్రారంభం కావడంతో విపరీతంగా నీరు చేరితే ఆ రోడ్డు మరింత ప్రమాదకరంగా మారే పరిస్థితి ఉందనిఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు పనులు మొదలు పెట్టకపోవడంతో వర్షాలు ప్రారంభమైతే పనులు ఎలా సాగుతాయని ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరికి తోడు కాంట్రాక్టర్ పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండడంతో సమస్య మరింత జటిలంగా మారిందని ప్రయాణికులు అంటున్నారు.వేలకోట్ల రూపాయలతో చేపట్టే జాతీయ రహదారి నిర్మాణం పనులు కూడా ఇలా నత్తనడకన సాగుతూ ఉండటం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలని, ప్రమాదాలను నివారించాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్ డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిస్థితి పై హైవే ఏఇఇ సురేందర్ రెడ్డిని వివరణ కోరగా కల్వర్టు నిర్మాణానికి బండరాయి అడ్డుగా ఉండటంతో తొలగించడంలో ఇబ్బందులు ఏర్పడ్డాయని, త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామని అన్నారు.కాగా ఇంత పెద్ద పట్టణం లో రాయి తొలగించే కంప్రెసర్ బండి దొరకడం లేదని అధికారి పేర్కొనడం గమనార్హం .



# మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కలిసిన బిజెపి నాయకులు

రామన్నపేట జూన్ 09 ప్రజా జ్యోతి: భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌ను రామన్నపేట బిజెపి నాయకులు హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.బిజెపి పార్టీ కి పెద్ద ఎత్తున ఓట్లు వేసి మద్దతిచ్చి, ఆదరించిన భువనగిరి ఎంపీ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కన్నెకంటి వెంకటేశ్వర చారి,కొడారి వెంకటేష్, కొమ్ము యాదయ్య, కట్కూరి బిక్షపతి, చిందం లింగయ్య, కొడారి వెంకటేష్, నకిరేకంటే సుదర్శన్, కూనూరు సుధాకర్, గుంటోజు కృష్ణమాచారి,సుర్వి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# నాభి శిల బొడ్రాయి ప్రధమ వార్షికోత్సవం రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

## నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశమును ఆహ్వానిస్తున్న గ్రామ పెద్దలు

రామన్నపేట జూన్ 9 ప్రజా జ్యోతి: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో నిర్వహిస్తున్న నాభి శిల బొడ్రాయి ప్రధమ వార్షికోత్సవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఈనెల 12 13 14 తేదీలలో జరుగుతున్న సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను బోగారం గ్రామ పెద్దలు కరపత్రం అందజేసి ఆహ్వానం పలికారు ఆహ్వానించిన వారిలో ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య యాదవ్, బోగారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మధ్యపురి ఐలయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్, గ్రామ పెద్దలు బొడ్డుపల్లి లింగయ్య, కునూరు శంకరయ్య, యువకులు మేడి ఆంజనేయులు, జిల్లా శ్రీనివాస్, మోహిన్, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ టెస్ట్ లతో విషయ పరిజ్ఞానం పెరుగుతుంది

## ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బురి హరినాథ్




భువనగిరి,జూన్ 9 (ప్రజాజ్యోతి): మోడల్ టెస్ట్ వల్ల విద్యార్థికి విషయపరిజ్ఞానంతో పాటు అర్థవంతమైన అవగాహన ఏర్పడుతుందని ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బురి హరినాద్ లు తెలిపారు.ఆదివారం భువనగిరి బార్ అసోసియేషన్ హాల్లో జూనియర్ సివిల్ జడ్జి జేసిజే మోడల్ టెస్టును వారు ప్రారంభించి మాట్లాడారు. మోడల్ టెస్టులు రాయడం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఐలు ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.లా చదివిన విద్యార్థులకు మోడల్ టెస్టులు రాసినచో ఉన్నతమైన ఉద్యోగాలు పరీక్షలలో రాణించవచ్చని వివరించారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారం తో పాటు వారి రంగాలలో రాణించడానికి ఐలు విశేష కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువు సోమయ్య, ఐలు జిల్లా సహాయ కార్యదర్శి బొల్లేపల్లి కుమార్,శేక్ హమిద్ పాశ, కిరణ్ కుమార్, ముద సాని చంద్రశేఖర్ రెడ్డి, సుమలతలు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలి

## పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి. టి పి టి ఎఫ్ కోదాడ మండల శాఖ అధ్యక్షులు బడుగుల సైదులు



కోదాడ టౌన్ జూన్ 9 ( ప్రజా జ్యోతి): ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు పోస్టులను చేయాలని టి పి టి ఎఫ్ కోదాడ మండల శాఖ అధ్యక్షులు బడుగుల సైదులు ఆదివారం నాడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడానికి గతంలో ప్రభుత్వం ప్రకటించిన 10 వేలు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన బదిలీ, ప్రమోషన్ల ఉత్తర్వులను ఆహ్వానిస్తూనే వాటిని అమలు చేయడంలో పారదర్శకంగా ,అక్రమాలకు లేకుండా స్పష్టంగా మెరిట్ లిస్టులను తయారు చేసి షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను, డి ఎ లను వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు ఒక స్కావెంజర్ను నియమించాలని కోరారు. ప్రభుత్వం అందించే ఉచిత పుస్తకాలు, దుస్తులు సకాలంలో పాఠశాలలకు చేరే విధంగా చూడాలన్నారు. బడులలో మౌలిక వసతుల కల్పన సంబంధించిన పనులను పూర్తిస్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి అప్పగించాలని, ప్రధానోపాధ్యాయులను బాద్యులను చేయరాదని కోరారు.

# అన్ని దానాల కన్నా గొప్పదానం రక్తదానం

కోదాడ టౌన్ జూన్ 9 (ప్రజాజ్యోతి): కోదాడ, జూన్ 09:అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం,రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు అన్నారు.ఆదివారం కోదాడ హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్ లో పది నెలల బాబు పూసపాటి విశ్వఉజ్వాల్ తండ్రి నరేష్ కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామం వారికి గుండె ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా ఏ నెగిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన జిల్లా నరేష్ వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నా మని తెలిపారు.రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లా నరేష్ ది ఏ నెగటివ్ బ్లడ్ అయినప్పటికీ ఇప్పటివరకు ఎంబీఏం ట్రస్టు ద్వారా 03 సార్లు బ్లడ్ ఇవ్వడం జరిగిందని వారికి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇప్పటివరకు ఈ ట్రస్ట్ కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాబు తండ్రి నరేష్,ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# విబిఎస్ విజేతలకు బహుమతులు



నాగారం జూన్ 9 ప్రజా జ్యోతి: నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామంలోని బిషప్ ప్రభుదాస్ మెమోరియల్ చర్చిలో పది రోజుల క్రితం జరిగిన వి బి ఎస్ క్లాస్ లలో విజేతలకు కరుణ యూత్ మహిళ ఆధ్వర్యంలో ఆదివారం ఆరాధన అనంతరం స్థానిక సంఘ కాపరి జయరాజ్ చేతుల మీదుగా విబిఎస్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ లాజరు. గోరంట్ల లక్ష్మయ్య. చిలుకూరి యాకోబు. చిలుకూరి జయరాజు. మేడే యాదగిరి. నీరుడు జోసెఫ్. పెరమళ్ళ సామెల్. ముదిగొండ కలమ్మ. గోరంట్ల జయమ్మ. పెరుమళ్ళ మరియ. యాట మంజుల.బోడ సంధ్య. సంగెం యాదమ్మ. ఏరు గీత. బూర్గుల లావణ్య. కరుణ యూత్ సభ్యులు సి ఎస్ ఐ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మాల మహానాడు జిల్లా అధ్యక్షులుగా కందుల మధు

కోదాడ టౌన్ జూన్ 9 ( ప్రజాజ్యోతి): తెలంగాణ మలమానాడు జిల్లా అధ్యక్షులుగా పట్టణానికి చెందిన కందుల మధు ఎన్నికైనట్లు ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. హైదరాబాదులో శనివారం జరిగిన మాల మహానాడు సమావేశంలో తార్నాకలోని రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు తెలంగాణ మాల మాహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు నియామక పత్రం అందజేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ,పివి రావుల మార్గంలో అణగారిన ప్రజల హక్కుల కోసం పోరాడాలని ఆయన సూచించారు .తనను జిల్లా అధ్యక్షులుగా నియమించడం ద్వారా తన బాధ్యత మరింత పెరిగిందని జిల్లాలో మాల మహానాడు బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు .నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు కి రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.



# అభివృద్ధికి ఆమడ దూరంలో అర్బన్ కాలనీ

**ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా గుర్తింపు**

**ఎన్నికల సమయంలో తప్ప మిగతా సమయంలో కనిపించని ప్రజాప్రతినిధులు**

**ఎండి జహంగీర్ (సిపిఎం జిల్లా కార్యదర్శి)**





భువనగిరి,జూన్ 9 (ప్రజాజ్యోతి): ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా గుర్తింపు పొందిన అర్బన్ కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. ఆదివారం సిపిఎం భువనగిరి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అర్బన్ కాలనీ సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూమున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు అయిన అర్బన్ కాలనీ సమస్యలకు నిలయంగా మారి కాలనీవాసులు అనేక ఇబ్బం దులు పడుతున్నారని వారన్నారు.పాలకులు మారు తున్న అర్బన్ కాలనీవాసుల జీవితాలు,మారడం లేదని వారు అన్నారు.కాలనీకి డ్రైనేజీ సౌకర్యం లేక,మంచినీటి సౌకర్యం లేక రోజువారి కార్యక్రమాల కోసం వాడుకునే నీటిని రోడ్లమీద వదలడం వల్ల నీరంతా ఒకే చోట చేరి మురికి కుంటలాగా మారి దోమలు అధికమై రాత్రి సమయంలో దోమలతో కాలనీ మొత్తం గడపవలసిన పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే స్టేషన్ నుండి అర్బన్ కాలనీకి వెళ్లే అండర్ గ్రౌండ్ రోడ్డు గతంలో ఎన్నికల సమయంలో మరమ్మత్తులు చేసినట్టుగా చేసి ఇప్పటివరకు దాన్ని పూర్తి చేసిన పరిస్థితి లేదని,రాత్రి సమయాలలో మహిళలు నిత్యవసరాల వస్తువుల కోసం రోడ్డు దాటి భువనగిరి కేంద్రానికి వచ్చే పరిస్థితి లేదని వారన్నారు. రాత్రి సమయంలో ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే రైల్వే గేట్ ఉండడం తొందరగా హాస్పటల్ కు చేరుకోలేక చికిత్స అందక అనేకమంది ప్రాణాలు పోయిన పరిస్థితి ఉందని వారు అన్నారు.గతంలో కాలనీ నిర్మాణం చేస్తున్న క్రమంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ను నామమాత్రపు మరమ్మ త్తులు చేసి కాలనీలో జనాభా పెరిగిన ఇప్పటివరకు నూత నంగా జనాభాకు అనుగుణంగా వాటర్ ట్యాంకును ఏర్పాటు చేసిన పరిస్థితి లేదని, అదేవిధంగా డ్రైనేజీ ఏర్పాటు చేసిన నైపుణ్యం కలిగిన ఇంజనీరు సలహా లేకపోవడం వల్ల వర్షాలు వస్తే ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచి చిన్నపాటి చెరువు లాగా అర్బన్ కాలిని అంతా మారే పరిస్థితి వస్తుందని వారన్నారు. సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు స్థానిక ప్రజా ప్రతినిధులకు అధి కారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడు లేడని వారు అన్నారు.వెంటనే అర్బన్ కాలనీ సమస్యలు జిల్లా కలెక్టర్, మున్సిపల్ అధికారులు గుర్తించి సమస్యలు పరిష్కారం చేయాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో దఫళ వారి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. వీరితో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్,పట్టణ కార్య దర్శులు సభ్యులు బందెల ఎల్లయ్య, మాతయ్య, ఓవల్ దాస్ అంజయ్య,

# అదుపుతప్పి కారు బోల్తా

**ఒక వ్యక్తి మృతి.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు**

కోదాడ టౌన్ జూన్ 9 ( ప్రజాజ్యోతి): కారు అదుపుతప్పి బోల్తాపడిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటనకోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కోదాడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదుకు చెందిన సమీర్ ఫరిక్ (34) విజయవాడలో శు భకార్యానికి హాజరైనందుకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో కారు అదుపుతప్పి బోల్తాపడడంతో సమీర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో పక్కన కూర్చున్న మెట్టు వీర రామకృష్ణారావు తీవ్ర గాయాలు కావడంతో విజయవాడలోనీ ఓ ప్రైవేట్ ఆస్పత్రి తరలించారు . మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి బావ షా గౌరవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఏఎస్ఐ ఆనంద్ నాయక్ తెలిపారు.

# కామ్రేడ్ పుల్లయ్య మరణం పార్టీకి తీరని లోటు



హుజూర్ నగర్ జూన్ 09(ప్రజా జ్యోతి): కామ్రేడ్ పుల్లయ్య మరణం పార్టీకి తీరని లోటు అని వారి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని హుజూర్ నగర్ టౌన్ కార్యదర్శి నాగరపు పాండు అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఇందిరాల పుల్లయ్య ఆదివారం ఉదయం మరణించారు. ఈ సందర్భంగా వారి పార్దివ దేహానికి హుజూ పట్టణ సిపిఎం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అంత్యక్రియల తథాంతరం సిపిఎం పార్టీ మరియు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఇందిరాల పుల్లయ్య పార్టీ కష్ట కాలంలో ఎన్నో సేవలు అందించారని 14వ వార్డులో పార్టీ అభ్యర్థుల్ని గెలిపించే విషయం లో ముఖ్యమైన పాత్ర పోషించేవారు సిపిఎం నిర్వహించినటువంటి రైతు వ్యవసాయ కార్మికులు హమాలీల పోరాటాలలో పాల్గొని విజయాలు సాధించారని సామాజిక సేవలలో ముందుండేవారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ దుగ్గీ బ్రహ్మం, మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, 14వ వార్డు కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ టి.యోన సిహెచ్ ఈరమల్లు ఆర్ మురళి, పాశం వెంకటనారాయణ, లక్ష్మి ఇందిరాల నరసయ్య, ఐ శ్రీను, రేపాకుల వెంకన్న,అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**శ్రీ శివ భక్త మార్కండేయ పూజిత శివాలయం అధ్యక్షుడు గా.. పాలాది బిక్షపతిలి**





చౌటుప్పల్ జూన్ 9 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం ఎల్లంబావి శ్రీ శివ భక్త మార్కండేయ పూజిత శివాలయ దేవస్థాన నూతన పాలక మండలి ఆదివారం ప్రమాణ స్వీకారం చేసింది. పాలక మండలి చైర్మన్‌గా పాలాది బిక్షపతి,ఉపాధ్యక్షుడు గా సూర్కంటి మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి గా పున్న నరేందర్,సహాయ కార్యదర్శిగా బడుగు శ్రీనివాస్,కోశాధికారి గా పొట్టబత్తిని ఉపేందర్, సభ్యులుగా కోనేరు లక్ష్మమ్మ, శేర్ల నారాయణ,అన్నభక్తుల ఉపేందర్, పెనుకొండ ఉపేందర్, కర్నాటి అంజయ్య గౌడ్, ఏలే శ్రీనివాస్,పన్నాల మధుసుధన్ రెడ్డి,ఏలే మురళి, బాలం శంకరయ్యలతో అర్చకులు కర్నాటి మధు నేత ప్రమాణ స్వీకారం చేయించారు.అంతకు ముందు మాజీ పాలక మండలి సభ్యులను నూతన అధ్యక్షుడు పాలాది బిక్షపతి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పాలాది బిక్షపతి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఏడాదిలాగా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో గడ్డం జయ శంకర్, కంది భూపాల్ రెడ్డి, పొట్టబత్తిని బాలరాత్నం, గంజి కృష్ణ, తాజ మాజీ సర్పంచ్ గుర్రం కొండయ్య, కర్నాటి గోవర్ధన్, ముషం వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ ఎల్లం బావి గ్రామ శాఖ అధ్యక్షుడు కంది రవికాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కొయ్యలగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర గుంట వెంకటేష్, బడుగు అశోక్, కొయ్యలగూడెం రామాలయం అధ్యక్షుడు కొలను మధు సుధన్, కంది లక్ష్మారెడ్డి, తొర్పునూరి లింగ స్వామి,మేకల బాల నరసింహా, పొట్ట బత్తిని యాదగిరి, కర్నాటి నారాయణ, రాపోలు సైదులు, వనం రాఘవేంద్ర, వికొండ రఘురామ్, చిలువేరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం

## చౌటుప్పల్ లో బీజేపీ శ్రేణుల సంబురాలు



చౌటుప్పల్ జూన్ 9 ( ప్రజా జ్యోతి ) దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం సాయంత్రం ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చెయడం.కిషన్ రెడ్డి,బండి సంజయ్‌లకు కేంద్ర మంత్రి వర్గం చోటు దక్కడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మున్సిపలిటిలో సంబురాలు జరుపుకున్నారు.ర్యాలీ నిర్వహించి, పటాకులు కాల్చి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో బిజెపి



మునుగోడు కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగొని శంకర్, బత్తుల జంగయ్య గౌడు, గుజ్జుల సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు చింకని మల్లేశం, మున్సిపాలిటీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు, ఆలే చిరంజీవి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి వనం ధనుంజయ,ఉడుగు వెంకటేశం గౌడ్, పాలకుర్ల జంగయ్య గౌడ్, కడారి ఐలయ్య కరెంకొండ అశోక్, గోశిక పురుషోత్తం, కాసుల వెంకటేశం, భోగ రామచంద్రం, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, మిరియాల రవి, కడవేరు పాండు, బడుగు కృష్ణ, అమృతం దశరథ, గుర్రం రవీందర్, తూర్పునూరి లక్ష్మణ్, గోషిక భవనా ఋషి తదితరులు పాల్గొన్నారు.


## మసీద్ అ ఖాజా బేగం మసీదును ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



భూదాన్ పోచంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి): మండలంలోని శివరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ ఆరిఫ్ ఆసిఫ్ మహమ్మద్ అష్రాఫ్ మహమ్మద్ జావిద్ 45 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో నూతనంగా మసీద్ అ ఖాజా బేగం మసీదును నిర్మించిన నూతన భవనాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మసీదులో ఎమ్మెల్యే కుంభం నమాజు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్ బండారు ప్రకాష్ రెడ్డి ఇట్టామోని మహేష్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు కాసులు అంజయ్య మసీద్ కమిటీ సభ్యులు సయ్యద్ జమాల్ సయ్యద్ మాదర్ సయ్యద్ షరీఫ్ హుస్సేన్ కరీం షేక్ రసూల్ సయ్యద్ మిరాన్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రామకృష్ణారెడ్డి చిలకల సంతోష్ యాదవ్ ఉపాధ్యక్షులు ఏనుగు లింగారెడ్డి మహిళా నాయకురాలు సరసాని కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఉమారాణి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

నార్కట్ పల్లి జూన్ 9( ప్రజా జ్యోతి) నార్కట్పల్లి పట్టణానికి చెందిన పుట్టపాక ఉమారాణి అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ప్రజా సేవకుడు, యువ నాయకుడు జెనిగశివ శంకర్ ఆదివారం దశదినకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.



## మూడోసారి మోడీ ప్రమాణ స్వీకారం పోచంపల్లిలో సంబరాలు



భూదాన్ పోచంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి): దేశ ప్రధానమంత్రిగా మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని బిజెపి శ్రేణులు నేతాజీ చౌరస్తాలో ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ పట్టణ అధ్యక్షులు డబ్బికర్ సాహేష్ మండల అధ్యక్షుడు రాజు యాదవ్ మాజీ మండల అధ్యక్షుడు మేకల చొక్కా రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్ బీజేవైఎం అధ్యక్షుడు టౌన్ బడుగు శ్రీకాంత్ భూత అధ్యక్షులు చిటమోని బాలయ్య స్వామి సీత లక్ష్మణ్ జ్ఞానేశ్వర్ నరేందర్ సతీష్ సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియూ సీ గ్రామ కమిటీ ఎన్నిక



నాగారం జూన్ 9 ప్రజా జ్యోతి: నాగారం మండల పరిధిలో ని ఫణిగిరి ఐఎన్టీయూసీ గ్రామ శాఖ అధ్యక్షులుగా తీగుళ్ళ లక్ష్మణ్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐ ఎన్ టి యు సి ఎల్లవేళలా తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు అందే బాలరాజు అందె శ్రీను చుక్క మల్లేష్ మందుల వెంకన్న అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.



## డీలక్స్ బస్సులో ప్రయాణించండి బహుమతులు గెలుచుకోండి

### డిపో మేనేజర్ శ్రీహర్ష

కోదాడ టౌన్ జూన్ 9 ( ప్రజా జ్యోతి): ఈనెల 10వ తేదీ నుండి కోదాడ డిపో డీలక్స్ బస్సులో ప్రయాణించండి బహుమతులు గెలుచుకోండి అని డిపో మేనేజర్ శ్రీహర్ష ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. టికెట్టు వెనుక తమ అడ్రస్,సెల్ నెంబర్ వ్రాసి బస్సు దిగేటప్పుడు బస్సులోని గిఫ్ట్ బాక్స్ లో వెయ్యాలి, ప్రతినెల లక్కీ డ్రా ద్వారా ముగ్గురు విజేతలకు కనకదుర్గ టెక్స్ టైల్స్, కోదాడ వారి సౌజన్యంతో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.

## లింగబసవేశ్వర, ఆంజనేయస్వామి ఆలయాలలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక పూజలు



మిర్యాలగూడ, జూన్ 09,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని లావుడి తండాలో నెలకొని ఉన్న లింగ బసవేశ్వర స్వామి, ఆంజనేయస్వామి దేవాలయాలలో ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గుడికి చేరుకున్న ఎమ్మెల్యేకి ఆలయ కమిటీ సాధారణంగా ఆహ్వానం పలికింది. అనంతరం నిర్వహించిన యజ్ఞక్రతువులో పాల్గొన్నారు.ఆ దేవదేవుని కరుణాకటాక్ష వీక్షణాలతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్,మురళి ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## రైతులకు సేంద్రీయ ఎరువుల వాడకంపై

# దేశీ డీలర్లు అవగాహన కల్పించాలి

**జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి**






గరిడేపల్లి జూన్ 09(ప్రజా జ్యోతి): రైతులకు రసాయన ఎరువుల వాడకం తో పాటు సేంద్రీయ ఎరువుల వాడకం పై దేశీ డీలర్లు అవగాహన కల్పించాలని సూర్యాపేట జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి గడ్డిపల్లి గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన 2022-23 బ్యాచ్ దేశీ డీలర్ల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపకరణాల డీలర్లు దేశీ కోర్సు లో నేర్చుకున్న విషయాలను రైతులకు తెలియజేసి వారి దిగుబడులను పెంపొందించటానికి కృషి చేయాలని అన్నారు. అంతే కాకుండా దేశీ కోర్స్ పూర్తి చేసుకొన్న ఉపకరణాల డీలర్లు తమ దగ్గరికి వచ్చే రైతులకు ఆయా పంటలలో వాళ్ళు ఎదురుకొంటున్న సమస్యలను గుర్తించి సరైన మందులను సిఫారసు చేసి నాణ్యమైన రసాయన ఎరువులు పురుగు మందులు అందించి అధిక దిగుబడులను సాధించడానికి కృషి చేయాలని కోరారు. గడువు దాటినా మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మ వద్దని, న్యాయ బద్దంగా వ్యవహరించాలని సూచించారు. రసాయన ఎరువుల తో పాటు సేంద్రీయ జీవన ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించి తద్వారా భూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తోడ్పడాలని సూచించారు.దేశీ కోర్సు డీలర్లు ఇక్కడ నేర్చుకొన్న అంశాలను రైతులకు విస్తరింప చేయటానికి గాను తగు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానము నుపయోగించి అందించాలని కోరారు. గత 48 వారాలుగా నిర్వహించిన అంశాలపై పున:సమీక్షించి డీలర్లకు వివరించారు. ఈ సందర్భంగా దేశీ కోర్సు పూర్తి చేసుకొన్న కొంత మంది డీలర్లు తమ తమ అనుభవాలను తెలియజేస్తూ ఈ దేశీ కోర్సు వల్ల వివిధ పంటల సాగులో ఆచరించ వలసిన మేలైన యాజమాన్య పద్ధతులు, మిశ్రమ పంటల సాగు, సమగ్ర వ్యవసాయ విధానాలు, సేంద్రీయ జీవన ఎరువుల వినియోగం వల్ల కలిగే లాభాల గురించి తెలుసుకోగలిగామని , ఈ అంశాలను రైతులకు విస్తరింప చేస్తున్నామని తెలిపారు.దేశీ కోర్సు విజయవంతంగా పూర్తి చేసుకొన్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేసిన అనంతరం దేశీ కోర్స్ పూర్తి చేయటానికి తోడ్పడిన జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డిని శాలువా, పూల మాలలతో సత్కరించారు . ఈ కార్య క్రమంలో కెవికె ఇన్చార్జి సీహెచ్ నరేష్, దేశీ ఫెసిలిటేటర్ పి.శంకర్ రావు, కెవికె శాస్త్రవేత్త డి.నరేష్,40 మంది డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేని కోరిన గ్రామ శాఖ అధ్యక్షుడు

తుర్కపల్లి మండలం,జూన్ 09(ప్రజాజ్యోతి ): తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని గల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంధ మల్ల గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం అర్హనీయమని అట్టి పథకానికి మహిళలు సద్వినియోగం చేసుకోవడానికి బస్సులు రావడంలేదని తెలిపారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలకుంట్ల బిక్షపతి పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వాదించిన బీ.ఆర్.ఎస్ నాయకులు



చింతపల్లి జూన్ 9 (ప్రజాజ్యోతి): చింతపల్లి మండల పరిధిలో ఉన్న గడియగౌరారం గ్రామానికి చెందిన పల్లపు నర్సింహా, సుజాత వారి చిన్నారుల అర్చన,యూగేందర్ లకి నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీ.ఆర్.ఎస్ జిల్లా నాయకులు ఉజ్జిని విద్యాసాగర్ రావు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకటరాములు,వి.పాపయ్య, వి.రాజశేఖర్,జి. వెంకట్రాములు,గండికోట. వెంకటయ్య, వి.రామకృష్ణ, జి. నర్సింహా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గరిడేపల్లి జూన్ 09(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991–92 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 32 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఆత్మీయంగా పలుకరించుకుని ఒకరికొకరు తమ తమ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని సంతోషంగా గడిపారు.విందు, వినోదాలతో సాయం త్రం వరకు సందడిగా గడిపారు. అనంతరం నాడు విద్యాబు ద్దులు నేర్పిన గురువులు ఎస్కే జానిమియా, వీరారెడ్డి లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు సీఐ సంధ్యాల సైదులు, మాశెట్టి శ్రీహరి, సంధ్యాల బక్కయ్య, బట్టిపల్లి శ్రీహరి,సలిగంటి నాగయ్య, జక్కి నర్సయ్య, శంకర్, రామినేని సత్యం,మధు తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



తిరుమలగిరి జూన్ 9 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండల పరిధిలోని వెలిశాల గ్రామంలో బొడ్రాయి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్. పండుగ సందర్భంగా గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు జరుపుకోవడం మూలంగా ప్రజలు గ్రామదేవతలు పూజించడం వల్ల సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు ఈ సంవత్సరం వర్షాలు కురిసి చెరువులు కుంటల నుండి రైతన్నలు తమకు తోచిన పంటలు వేసి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్ ,ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, పేరాల విరేశ్. తిరుమణి యాదగిరి రాములు నాయక్ వై నవీన్ ,కిస్ట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## స్నేహానికి 67 వేల సాయం

భూదాన్ పోచంపల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి): స్నేహానికి స్నేహితులు సాయం మండలంలోని గౌస్కొండలో జరిగింది. గ్రామానికి చెందిన కొయ్యడ నర్సింహా అనే యువకుడు గత నెల అనారోగ్యంతో మృతి చెందాడు. దాంతో ఆదివారం పోచంపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 2001 -2002 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు తన స్నేహితులతో ఆ కుటుంబానికి 67 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## సుధాకర్ కుటుంబానికి మేక్ ఎ హెల్ప్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

నాగారం జూన్ 9 ప్రజా జ్యోతి: నాగారం మండల కేంద్రానికి చెందిన కళాకారుడు చిప్పలపల్లి సుధాకర్ ఇటీవలే ఆకస్మికంగా మృతి చెందగా ఆదివారం మేక్ ఏ హెల్ప్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర సుధాకర్ ఆయన కుటుం బాన్ని సందర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అంద జేశారు. మృతుడి కుమారుని చదువు కొరకు ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆయన వెంట కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.




## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

తిరుమలగిరి జూన్ 9 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండల పరిధిలోని రాజా నాయక తండా గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది ,ఈ సంఘటనకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, రాజా నాయక్ తండకు చెందిన మాలోతు చందూలాల్ అనే రైతు తన పశువులను మేపుతున్న సమయంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లకు తగిలి ప్రమాదవశాత్తు ఎద్దు మృతి చెందిందని గ్రామ ప్రజలు తెలిపారు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు 50 వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు నిరుపేద కుటుంబానికి చెందిన రైతుకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు

